విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 24 - 11 - 2024

# ఈనెల 26న అనంతపురంలో జరిగే ధర్నాలో రైతులు, కార్మికులు పాల్గొనండి





యాడికి, నవంబర్ 23 (అనంత ప్రభ)
ఈనెల 26న అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాకు రైతులు రైతు కూలీలు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాల పైన ఉద్యమిస్తామని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్ తెలిపారు. శనివారం యాడికి మండల కేంద్రంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు టి రంగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశమునకు ముఖ్య అతిథులుగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్, రైతు సంఘం సీనియర్ నాయకులు వై సూర్యనారాయణ రెడ్డి, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకట రాముడు యాదవ్, ముస్లిం మైనార్టీ నాయకులు సిపిఐ జిల్లా సమితి సభ్యులు అయిన రఫీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నప్ప యాదవ్ తదితరులు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టేది రైతులు సర్వసంపదలు సృష్టించేది కార్మికులని కేంద్రమంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి రైతు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను తీవ్రతరం చేసిందని, ముఖ్యంగా వ్యవసాయాన్ని సర్వనాశనం చేయడానికి మూడు నల్ల వ్యవసాయ చట్టాలు తెచ్చిందని, ఈ చట్టాలను వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ ఉపసంహరించుకోవాలని, ఎన్డీఏ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కార్పొరేట్లకు 19.28 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసి పన్నుల రాయితీతో ప్రోత్సాహకాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి కార్పొరేట్ రంగానికి దోచిపెట్టిందని, రైతులు వ్యవసాయం సాగు చేసి ప్రకృతి అనుకూలించక మరియు గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఆత్మహత్యలు చేసుకున్న రైతాంగానికి కనీసం మద్దతు చట్టం గానీ సంపూర్ణ రుణ విముక్తి చేయడం గానీ ఆలోచించడం లేదన్నారు, కార్మికుల కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాల్సిన, కనీస వేతనం కూడా ఇవ్వడం లేదని, తక్షణమే రైతులు పండించిన అన్ని పంటలకు కనీసం మద్దతు ధర కల్పించాలని, అనంతపురం జిల్లాకు సరిపడు నికర జలాలను కేటాయించి శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని, రైతులకు వ్యవసాయ కార్మికులకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, 200 రోజులు ఉపాధి హామీ పని దినాలు పెంచి రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, ధరలు నియంత్రించి ఆహారం మందులు వ్యవసాయ ఉపకరణాలపై జిఎస్టి రద్దు చేయాలని పెట్రోల్ డీజిల్ గ్యాస్ పై ఎక్సైజ్ పనులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ అనేక డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 26వ తేదీన అనంతపురంలో జరిగే ర్యాలీ మరియు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో రైతులు, రైతు కూలీలు, కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాడికి సిపిఐ మండల కార్యదర్శి తాడపత్రి తాలూకా రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ, ఓపిరెడ్డి రైతు సంఘం సీనియర్ నాయకులు లక్ష్మయ్య, శ్రీరాములు, నారాయణస్వామి, ఏఐఎస్ఎఫ్ తాడిపత్రి నియోజకవర్గం కార్యదర్శి నరసింహ, రాకేష్, నాయకులు వడ్డే రాముడు, కుల్లాయి రెడ్డి, పోలా రంగస్వామి, గరిడీ శివన్న, అల్లా బకాష్, శేషు, గోపాల్, వెంకటస్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## గార్లదిన్నె రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం



ఆత్మకూరు, నవంబర్ 23 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలంలోని తిమ్మంపేట గ్రామంలో వ్యవసాయ పనులు ముగించుకొని తిరిగి వస్తుండగా తలగాసిపల్లి సమీపంలోని బైపాస్ దగ్గర వ్యవసాయ కూలీల ఆటోను ఆర్టిసి బస్సు ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న 13 మందికి గాను నలుగురు చనిపోయారు. ఆసుపత్రిలోకి వచ్చిన అనంతరం మరో ముగ్గురు చనిపోయారు మొత్తం 7 మంది చనిపోయారు. భార్యాభర్తలు చిన్న నాగమ్మ చిన్న నాగన్న బాల పెద్దయ్య రామాంజనమ్మ పెద్ద నాగమ్మ కొండమ్మ జయరాములు పుట్లూరు మండలం వెల్లుట్ల గ్రామానికి చెందిన దళితులు ఏడు మంది చనిపోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు జిల్లా కార్యదర్శి నాగేంద్ర ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణమూర్తి వారిని పరామర్శించి చనిపోయిన ప్రతి కుటుంబానికి 25 లక్షలు నష్టపరహారం చెల్లించి ప్రతి కుటుంబానికి మూడు ఎకరాలు సాగుభూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొని చనిపోయిన ఏడు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకొని నష్టపరిహారం చెల్లించాలని గాయపడిన మరో నలుగురికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు దళితులకు స్థానికంగా పనులు లేక పనులకు తగ్గ కూలి రాక పక్క గ్రామాలకు వలసలు పోతూ ప్రతిరోజు ఎక్కడో ఒకచోట చనిపోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు దళితులకు పేదలకు రెక్కల కష్టం మీద ఆధారపడిన వ్యవసాయ కూలీలకు సమగ్రమైన చట్టం చేసి స్థానికంగా పనులు కల్పించి పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాల దాటిన వ్యవసాయ కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు.

# 26 న కలెక్టరేట్ ముందు ధర్నాను విజయవంతం చేయండి

## ఆ .వ్య. క జిల్లా ప్రధాన కార్యదర్శి

కూడేరు, నవంబర్ 23 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలో కరపత్రాలు విడుదల చేసి పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణమూర్తి మాట్లాడుతూ


దేశానికి అన్నం పెట్టేది రైతులు సర్వసంపదలు సృష్టించేది కార్మికులు కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రతరం చేసింది ముఖ్యంగా దేశ రైతాంగాన్ని సంర్వనాశనం చేయడానికి మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చినప్పుడు రైతాంగ ఉద్యమం లేచినప్పుడు ఉద్యమ ఒత్తిడికి తలకి ప్రధాన నరేంద్ర మోడీ రైతన్నలను క్షమాపణలు కోరే మూడు నల్ల చట్టం వ్యవసాయ చట్టాలనుకున్నాడు అయితే ఈ ఉద్యమ సమయంలో రైతులు లేవనెత్తిన ముఖ్యమైన డిమాండ్లు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అయితే హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న ప్రధానమంత్రి నోరు మెదపడం లేదు ముఖ్యంగా రైతులు పండించిన అన్ని పంటలకు కనీసం మద్దతు ధర ప్రకారం చట్టం చేయాలి విద్యుత్ సవరణ బిల్లు 2022 న రద్దు చేయాలి వ్యవసాయ మోటార్లకు గృహ వినియోగానికి రిపేర్ స్మార్ట్ మీటర్లు బిగింపు ఆపాలి రైతులకు అన్ని రకాల రుణాలను మాఫీ చేయాలి కేరళ తరహాలో రైతులు చట్టం చేసి అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలి అనంతపురం జిల్లాకు సరిపడా నికరజలాలు కేటాయించి శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలి ఆంధ్రినివా ప్రాజెక్టు పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి



రైతులకు వ్యవసాయ కార్మికులకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచి రోజుకు వేతనం 600 రూపాయలు పెంచాలి కార్మిక హక్కులను కాలరాచే నాలుగు లేబర్ కోర్లను రద్దు చేయాలి అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజనం పారిశుద్ధ వెలుగు నేషనల్ హెల్త్ మిషన్ సమగ్ర శిక్ష ఉపాధి హామీ తదితర స్కీం వర్కర్లు ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం పెన్షన్ గ్రాడ్యుటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలి కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలి ధరలను నియంత్రించాలి ఆహారం మందులు వ్యవసాయం ఉపకరణాలపై జిఎస్టి రద్దు చేయాలి. పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ పై ఎక్సైజ్ పనులు తగ్గించాలి.

## తాడిపత్రి మున్సిపల్ అధికారి దాశరధి కి సిపిఐ నాయకులు వినతి పత్రం

కూడేరు, నవంబర్ 23 (అనంత ప్రభ)
ఈరోజు తాడిపత్రి పట్టణంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ అధికారి దాశరధికి సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ అనేక మంది విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ఆటో మేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్టర్ ఐడి . విద్యార్థులకు ఆపార్ ఐడి నమోదు విషయంలో తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయి అని అన్నారు బర్త్ సర్టిఫికెట్లలో పుట్టినరోజుల వివరాలు తప్పులు ఉంటే కరెక్షన్ చేసేందుకు మున్సిపల్ ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ ఒకరే ఉండడం వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు అదనంగా ఇద్దరు ఆపరేటర్లను నియమించాలని అంతేకాకుండా ఆధార్ సెంటర్లో వందల నుండి వేలాది రూపాయల వరకు వసూలు చేస్తున్నారు అన్నారు వెంటనే ఆధార్ సెంటర్ లకు వాటికి తగిన రేట్ల పట్టిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఏ పీ ఏ ఏ ఆర్ ఐడి నమోదు కొరకు



ప్రభుత్వ స్కూళ్లలో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలని విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఇబ్బందులు కలవకుండా అధికారులు వెంటనే బర్త్ సర్టిఫికెట్ మార్పు చేర్పుల కంప్యూటర్ ఆపరేటర్లు నియమించి ప్రభుత్వ పాఠశాలలో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు శ్రీరాములు రామాంజనేయులు అబ్రహం ఏఐటీయూసీ నాయకులు ఉమా గౌడ్ రవికుమార్ రమణ రామకృష్ణ షేక్షావలి తదితరులు పాల్గొన్నారు

## మండలంలోని పలు గ్రామాలను పర్యవేక్షించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి

కూడేరు, నవంబర్ 23 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రం మండల పరిధిలోని జల్లిపల్లి, కూడేరు, మరియు ఉరవకొండలోని పలు గ్రామాలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆనందరావు, మరియు డిప్యూటీ తాసిల్దార్ సూరి ప్రకాష్ యాదవ్ తో కలిసి మండలంలోని పలు గ్రామాలను శనివారం రోజున పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయిలోని ఓటర్ల జాబితాలోని ఓటర్ ఐడి కార్డ్, ఓటర్లలో పేరు తప్పులు, సవరణ , ఓటర్ల జాబితాలో చిరునామా లాంటి చిన్న చిన్న పొరపాట్లు ఉన్న ఓటర్ల సవరణ, ఓటర్ల నమోదు తదితర అంశాలపై స్థానిక బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల జాబితాలోని తప్పుడు సవరణను బిఎల్వోలు దగ్గర ఉండి నమోదు చేయించే కార్యక్రమాన్ని చేపట్టాలని బి ఎల్ వో లకు



సూచించారు. అలాగే కూడేరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆధార్ సెంటర్ పరిశీలించారు. ఆధార్ సెంటర్ యొక్క పనితీరును డిజిటల్ ఆపరేటర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సూర్య ప్రకాష్ యాదవ్, వీఆర్వో లక్ష్మన్న, కంప్యూటర్ ఆపరేటర్ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమ ని సందర్శించిన మోడల్ స్కూల్ విద్యార్థులు







పామిడి, నవంబర్ 23 (అనంత ప్రభ)
వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమలో మహిళల అభివృద్ధికి చేయూతనందించే విధంగా ఉపాధి కల్పించడం చాలా ఆనందకరంగా ఉందని ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. పామిడి మండలం గజరాంపల్లి గ్రామం నందు ఉన్నటువంటి వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమను శనివారం గార్లదిన్నె ఏపీ మోడల్ స్కూల్ 10%ష్ట్ర% క్లాస్ విద్యార్థులు, ఇంటర్మీడియట్ స్టూడెంట్స్ , ఉపాధ్యాయులు సందర్శించారు. పరిశ్రమలో ఉన్నటువంటి మిషన్లు, మిషనరీలు, ఐరన్ సెక్షన్ , క్వాలిటీ సెక్షన్ భోజనం చేయడానికి క్యాంటీన్ ఇలా ఫ్యాక్టరీలో వర్క్ చేస్తున్నటువంటి అన్ని క్షుణ్ణంగా చూసి విద్యార్థులు ఆనందం వ్యక్తం తెలియజేస్తూ ఉపాధి కోసం ఎక్కడో ఇతర రాష్ట్రాలకు వెళ్లిన రోజులు ఉన్నాయని పనికి పోతే గాని పూట గడవని స్థితిలు ఉన్నాయని ఇప్పుడు స్థానికంగా నియోజకవర్గ జిల్లా ప్రజల కోసం ఇక్కడ ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ముఖ్యంగా మహిళలకు చేయుచునందించాలని ఫ్యాక్టరీ నిర్మించినందుకు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాకే సతీష్, ఉపాధ్యాయులు ఒకేషనల్ నరసింహామూర్తి,టీచర్స్ అరుంధతి, జ్యోతి 10%ష్ట్ర% క్లాస్ విద్యార్థులు , ఇంటర్మీడియట్ స్టూడెంట్స్, ప్రొడక్షన్ మేనేజర్ అశోక్, అకౌంట్టెడ్ పవన్, క్వాలిటీ ఇన్చార్జి నారాయణ, మెకానిక్ బాషా, క్వాలిటీ మేనేజర్ చిధానంద్ , రీసెప్షన్ అప్సనా, సుధాకర్ రంగా సుధా వెంకటేష్,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు

## ఆపార్ కార్డు పేరుతోఅధికారుల అవినీతి -అధికారులపై చర్యలు తీసుకోవాలి:ఎస్ యఫ్. ఐ

ఉరవకొండ, నవంబర్ 23 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణంలో విద్యార్థులకు డేట్ అఫ్ బర్త్,పేర్లు సవరణ కోసం అధికారుల దగ్గరికి వెళితే ఒక్కొక్క విద్యార్థినుండి 2000 రూపాయలు పైగా వసూలు చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్ధార్థ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది ఆపార్ కార్డు చేయించుకోవాలంటే ఆధార్ కార్డులో విద్యార్థులకు డేట్ బర్త్, పేర్లు సవరణ చేసుకోవడం కోసం అధికారుల దగ్గరికి వెళితే సచివాలయంలో నుండి రెవెన్యూ వరకు జలగలా రక్తం పిలుచుకుంటూ,2000 రూపాయలు నుండి పైగా విద్యార్థుల నుండి వసూలు చేస్తున్నారని ఆగ్రహం చెందారు.. రాష్ట్ర ప్రభుత్వం ఆపార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విద్యార్థులకు గురి చేస్తున్నారు. మొదటిలో నమోదు ఆధార్ కేంద్రాల్లో కంప్యూటర్ ఆపరేటర్లు పాఠశాల కళాశాల సిబ్బంది చేసే తప్పులను ప్రస్తుతం విద్యార్థులు విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర



ప్రభుత్వాలు విద్యార్థులకు చదువులు భారం లేకుండా ప్రభుత్వమే విద్యార్థులకు అయ్యే ఖర్చును ప్రభుత్వం భరించి ఆఫర్ కార్డును విడుదల చేయాలి (ఎస్ఎఫ్ఐ) భారత విద్యార్థి ఫెడరేషన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు నందు, హిరణ్య, నాయకులు సాయి, ప్రవీణ్, చరణ్,మల్లి,శివ,చిరు,నాని, ఛత్రపతి,ముజిఫ్, కిరణ్, అనిల్, భాస్కర్,అది తదితరులు పాల్గొన్నారు

